నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 24 నవంబర్ 2024 | పేజీలు 8

## అభాగ్యులకు అండగా.. సీఎం సహాయ నిధి

**బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి పరామర్శ - టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని పలువురికి సీఎం సహాయనిధి చెక్కులను టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి శనివారం అందజేశారు. 5 మంది బాధితులకు రూ.5 లక్షల ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచనలతో వారి ఇంటి వద్దకు వెళ్లి, యోగక్షేమాలు తెలుసుకొని చెక్కులను కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అందించారు. స్థానిక 18వ డివిజన్, హరనాథపురంకు చెందిన షేక్ హమీదా, 17వ డివిజన్, వడ్డిపాలెంకు చెందిన ఉప్పు చంద్రశేఖర్, 25వ డివిజన్, బీజేపీ కాలనీ, బుజబుజ నెల్లూరుకు -మిగతా 2లో

## నిరంతరం నేర్చుకుంటేనే నెగ్గగలం

**రామచంద్రాపురంలో పుస్తక మిత్ర ప్రారంభం**

**నిత్యం గంటపాటు పుస్తక పఠనం**



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ నిరంతరం నేర్చుకుంటేనే నెగ్గగలరని బుచ్చిరెడ్డిపాలెం మండల విద్యాశాఖ అధికారి దిలీప్ కుమార్ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన "పుస్తక మిత్ర" గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతిరోజూ ఒక గంట పాటు పుస్తక పఠనం చేయడం వలన నిరంతర పరిశీలన, ఏకాగ్రత విషయ పరిజ్ఞానం, అలవాడతాయన్నారు. పిల్లల చేత ప్రతిరోజు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నీతి కథలు దేశభక్తి, విలువలు పెంపొందించే పుస్తకాలను చదివించాలన్నారు. పాఠశాలలో పుస్తక మిత్ర గ్రంథాలయ ఏర్పాటుకు సహకరించిన ఎన్నారై వాసవి అసోసియేషన్ సభ్యులు, సామాజిక వేత్తలైన గండికోట సుధీర్ కుమార్, మాల్యాద్రిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి, జిల్లా రిసోర్స్ గ్రూపు సభ్యులు గండికోట సుధీర్ కుమార్, ఉపాధ్యాయులు వేదవతి, నిర్మల, వేణు, విజయకుమారి, సీఆర్ఎంటి మాల్యాద్రి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు.. అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



**స్థానిక సంస్థలకు అధిక ప్రాధాన్యత**

**మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి**

***నెల్లూరు, మేజర్‌న్యూస్ :***

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. శనివారం నెల్లూరులో జరిగిన జెడ్పీ సర్వసభ సమావేశంలో మంత్రి ఆనం ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వాలు నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. అన్ని ప్రాంతాలను సమ దృష్టితో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. శాశ్వత ప్రాతిదికన పనులు చేపట్టి అభివృద్ధిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ముద్ర వేసుకోవాలన్నారు. తమ ప్రాంత ప్రజలు మిమ్మలను గుర్తుపెట్టుకునే విధంగా పని చేయాలన్నారు. మంచి ప్రజాప్రతినిధులుగా గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు అధికారులు విలువ ఇవ్వాలని సూచించారు. వేగవంతమైన అభివృద్ధికి సహకరించాలని కోరారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలకు సంబంధిత అధికారులు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. హాజరు కాకపోతే చర్యలు తప్పవన్నారు. సమావేశాలకు ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు సమావేశాలకు -మిగతా 2లో







### వైభవంగా సామూహిక

## సత్యనారాయణస్వామి వ్రతం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలో సౌత్ మోపూర్ గ్రామపంచాయతీలో శ్రీపాద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 7 నుండి 12 గంటల వరకు గణపతి పూజ, రుద్రాభిషేకం, రుద్ర హెూమం.. సాయంత్రం 5 నుండి అంగరంగ వైభవంగా రామ సహిత వీర వెంకటసత్యనారాయణస్వామి సామూహిక వ్రత పూజను ప్రముఖ క్షేత్రమైన అన్నవరం దేవస్థానం పురోహిత బృందంచే అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రామసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించడం ఎంతో సంతోషాన్నిస్తుందని పేర్కొన్నారు. సరస్వతీ ప్రసాద్, అన్నమాచార్య ప్రాజెక్ట్, టీటీడీ అన్నమయ్య సంకీర్తన విభవరి వారిచే సంగీత కచేరి ఘనంగా నిర్వహించారు.

## కార్పొరేషన్‌లో ఆర్వోలు, ఆర్ఐల బదిలీలు



***నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :***

నెల్లూరు నగరపాలక సంస్థలో పరిపాలన సౌలభ్యం కోసం రెవెన్యూ విభాగంలోని రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులను కమిషనర్ సూర్యతేజ శనివారం జారీ చేశారు. ఆర్ఓలుగా ఉన్న ఎస్ఏ. సమద్, వి.రాజేశ్వరిలను హెల్త్ సెక్షన్ శానిటరీ సూపర్వైజర్లుగా బదిలీ చేశారు. మరో ఆర్ఓ పి.శ్రీనివాసులును రెవెన్యూ విభాగం సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న హెచ్.ఇనాయతుల్లాకు అదనంగా రెవెన్యూ అధికారిగా నియమించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వి.పద్మావతిని ఇంజనీరింగ్ విభాగానికి సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌లుగా విధులు నిర్వహిస్తున్న సీహెచ్ కృష్ణంరాజు, కె.కృపాకర్ రావు, ఐ.చిన్నబాబులను హెల్త్ సెక్షన్‌లోని శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా బదిలీ చేశారు.

ఎండి అబ్దుల్ రహీంను జనరల్ ఎస్టాబ్లిష్మెంట్ విభాగం సీ1గా బదిలీ చేశారు. ఆర్ఐలు ఏ.సునీల్ కుమార్‌ను ఇంజనీరింగ్ సెక్షన్ ఈ2 క్లర్క్‌గా, ఎన్.కృష్ణకిషోర్‌ను రెవెన్యూ సెక్షన్లో ఏ1 క్లర్కుగా, సిహెచ్ రవిని హెచ్3, హెచ్5 ఇన్చార్జిగా, ఎస్.అజయ్‌ను టౌన్ ప్లానింగ్ విభాగం జి1 క్లర్కుగా, వై.శ్రీనివాసులును టౌన్ ప్లానింగ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీగా బదిలీ చేస్తూ కమిషనర్ ఉత్తర్వులని జారీ చేశారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల స్థానంలో జూనియర్ అసిస్టెంట్లుగా ఉన్న ఆర్.వంశీనాథ్ రెడ్డి, టీ.కార్తిక్ రెడ్డి, బి.శ్రీసందీప్, టి.శరత్‌బాబు, ఎస్.శ్రావణ్ కుమార్, జి.లోకనాథంలను నియమించారు

# ముద్దాయిలు అరెస్ట్

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియో జకవర్గం అల్లూరు మండలంలో ఇటీ వల జేసీబీ దొంగలించారు. అయితే ఆ జేసీబీని ఎలాగైనా అమ్మాలనే ప్రయత్నం చేశారు.. జేసీబీ యజ మాని ఫిర్యాదు మేరకు రూరల్ సీఐ పాపారావు, అల్లూరి ఎస్ఐ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం ఉలవపాళ్ళ క్రాస్ రోడ్డు వద్ద అను మానంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తుల ను అదుపులోకి విచారించగా విషయాన్ని వెల్ల డించారని కావలి డిఎస్పి కార్యాలయంలో పాత్రికే యుల సమావేశం నిర్వహించి మాట్లాడి అదుపు లోకి తీసుకొని అరెస్ట్ చేసిన ముద్దాయిలు వివరాలు తెలిపి, చోరీ అయిన జెసిబిని రికవరీ చేశారు. చాకిచక్యంగా అరెస్టు చేసిన కావలి రూరల్ సీఐ పాపారావు, అల్లూరు ఎస్ఐని అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీవారి పాదాల ఘటనలో నిందితుడు అరెస్ట్

బోగోలు, మేజర్‌న్యూస్ :
బోగోలు మండలం తాళ్లూరు గ్రామ సమీపంలో ఉన్న శ్రీవారి పాదాలు వద్ద 20న శ్రీవారి పాదాలు గుడిలో దేవుని పటాల ను తగలబెట్టిన వ్యక్తి కట్ట పకీరయ్య అతను దేవుని గుడి లోని పటాలను తీసి గుడిలోని పాదాలు ఉన్న గుంటలో వేయ డం చూసిన ప్రత్యక్ష సాక్షులు చెప్పిన సమాచారం మేరకు బిట్రగుంట ఎస్ఐ కే.భోజ్యా అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. గతంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి రథా న్ని తగలబెట్టి రిమాండ్ ఖైదీగా శిక్ష అనుభవించాడు.

## అభాగ్యులకు అండగా.. సీఎం సహాయ నిధి



*(మొదటి పేజీ తరువాయి)*

చెందిన జనార్ధన భారతి భాయ్, 30వ డివిజన్, వైఎస్ఆర్ నగర్‌కు చెందిన బొమ్మాళి సుమలత, ఆమంచర్ల పంచాయతీ అప్పయ్య కండ్రిగ గ్రామంకు చెందిన పూనూరు మస్తానయ్య వారి ఇళ్ల వద్దకు వెళ్లి వారి క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు.. అభివృద్ధిలో భాగస్వాములు కావాలి






*(మొదటి పేజీ తరువాయి)*

హాజరు కావడం లేదని సభ దృష్టికి తీసుకు రాగా, వారు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్ట ర్‌కు సూచించారు. పట్టణాలు, నగరాలలో కాలుష్యం లేకుండా ఉండాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రీన్ ఎనర్జీ ఏర్పాటుకు పెద్ద ఎత్తున చర్యలు చేపడుతున్నాయ న్నారు. గ్రీన్ ఎనర్జీ, సోలార్ ఎనర్జీపై ప్రజ లలో అవగాహన కల్పించాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో వర్క్‌షాప్‌లు పెట్టాలని కోరారు. దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరగాలన్నారు. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించాలని తెలిపారు. జలజీవన్ మిషన్ పనులకు గత ప్రభుత్వం రాష్ట్రం వాటా విడుదల చేయకపోవడం వల్ల నిర్వీర్యమైందని పేర్కొన్నారు.

### అధికారులపై ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఆగ్రహం :

సర్వసభ్య సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు సమావేశా నికి హాజరు కావడం లేదని, ఎవరైతే సమావేశానికి హాజరు కాలేదో అలాంటి వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేసిన ఫిర్యాదుపై స్పందించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఇరిగేషన్ శాఖ అధి కారులు కొందరు సమావేశానికి హాజరు కాకపోవడంపై ఇరిగేషన్ ఎస్ఈని వివరణ కోరగా కొందరు అధికారులు బదిలీల్లో ఉన్నారని, త్వరలోనే వస్తారని ఎస్ఈ మంత్రికి తెలియజేశారు. ఇరిగేషన్‌కు సం బంధించిన సమావేశంలో ఇరిగేషన్ అధికారులు హాజరు కాకపోతే ఈ మీటింగ్ ఎందుకు అని ఎమ్మెల్యే కురుగొండ్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.



### చైర్‌పర్సన్ ప్రోటోకాల్ విషయంలో కలెక్టర్‌పై ఆగ్రహం

స్థానిక సంస్థల ప్రజా ప్రతిని ధులు ప్రోటోకాల్ విషయంలో తమకు సరైన ప్రాధాన్యత లేదని మంత్రి దృష్టికి తీసుకురాగా, సభ వేదిక మీద ఉన్న జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ కలుగజే సుకుని తనకే ప్రోటోకాల్ విషయంలో అవమానాలు జరుగుతున్నాయని, జిల్లా కలెక్టర్ ఏమి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ విషయంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అయినా తనకు ప్రాధా న్యం ఇవ్వడం లేదని, ప్రభుత్వ అధికారుల కు స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ విషయంలో నిబంధనలు పాటించడం ఏం తెలుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి : ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని జాఫర్ సాహెబ్ కెనాల్, మైపా డు రోడ్డు విస్తరణల మీద ఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి కోరారు. గత ప్రభుత్వంలో మైపాడు రోడ్డు జాఫర్ సాహెబ్ కెనాల్ ప్రాంతంలో 80 అడుగుల రోడ్డు, కెనాల్ రివిట్మెంట్, వాకింగ్ ట్రాక్, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టారని తెలిపారు. అయితే రివిట్ మెంట్ వర్క్, వాకింగ్ ట్రాక్ నిర్మా ణాలు ఇంకా పెండింగ్ దశలో ఉన్నాయని, రివిట్మెంట్ పెండింగ్ పనులను ఇరిగేషన్ అధికారులు ఎప్పుడులోగా పూర్తి చేస్తారో తెలియజేయాలని కోరారు. అలాగే వాకింగ్ ట్రాక్, బ్యూటిఫికేషన్ అభివృద్ధి చేసే పను ల్లో ఎందుకు జాప్యం జరుగుతుందో తెలి యజేయాలని, వాకింగ్ ట్రాక్ నిర్మాణం జరిగిన ప్రాంతం ఇరిగేషన్ పరిధిలోనిదా.. కాదా.. అనే విషయంపై అధికారులు వివ రణ ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా అభివృ ద్ధిలో భాగంగా జాఫర్ సాహెబ్ కెనాల్ రివిట్‌మెంట్ వాల్ పక్కన వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసిన ప్రదేశంలో 200 బంకులు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారని, బంకులు ఏర్పాటుతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వాకింగ్ ట్రాక్ పెండింగ్ పనులు పక్కన పెట్టి బంకులు ఏర్పాటు చేయడం తో ఆ ప్రాంతం పెద్ద ఎత్తున ఆక్రమణలకు గురవడమే కాకుండా అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందన్నారు. ఈ ఆలోచన ఎవరు చేశారో తెలపాలని అధికారులను వివరణ కోరారు.







# మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని ఏపీ హంస డిమాండ్

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్యకి ఇటీవల మృతి చెందిన గండికోట సురేంద్రబాబు డీఈవో పడారుపల్లి అర్బన్ హెల్త్ సెంటర్ కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి తెలియజేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు విజ్ఞప్తి చేశారు. వైద్య, ఆరోగ్యశాఖలో అనేక సంవత్సరాలపాటు సేవలు అందించి చేసే ఉద్యోగం డేటా ఎంట్రీ ఆపరేటర్ అయినా అన్ని విధులు నిర్వహించి కోవిడ్ టైంలో చాలా గొప్పగా సేవలు అందించిన సురేంద్ర బాబు మరణంతో ఆ కుటుంబం చిన్నాభిన్నం అయిపోయిందని, వారిది చాలా పేదరిక కుటుంబం అని ఔట్సోర్సింగ్ ఉద్యోగి అయినందున ప్రభుత్వ నుండి ఆ కుటుంబానికి ఏమి వచ్చే అవకాశం లేనందున, ఆ కుటుంబ దీన పరిస్థితి గుర్తించి మృతి చెందిన సురేంద్రబాబు భార్యకు తాత్కాలిక ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు,



డాక్టర్ పెంచలయ్య జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేటట్లు ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ హంస జిల్లా ట్రెజరర్ మజురుల్లా, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మురళి, నాగరాజు, ఏపీ ఎన్ హెచ్ఎం జిల్లా అధ్యక్షులు సాయి కార్తీక్, అర్బన్ హెల్త్ సెంటర్స్ అసోసియేషన్ నాయకులు తిరుపతయ్య, డీఈఓ అసోసియేషన్ నాయకులు కళ్యాణ్, ఉషా, ఆల్ఫ్రెడ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లూరి రమణయ్యకు నివాళి : మంత్రి



**దగదర్తి, మేజర్‌న్యూస్ :** దగదర్తి మండలం ఎంపీపీ తాళ్ళూరి ప్రసాద్ నాయుడు తండ్రి రమణయ్య నాయుడు వర్ధంతి సందర్భంగా దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వారి నివాసానికి విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## కోవూరులో ట్రాక్టర్ బోల్తా ఒకరు మృతి



**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు మండలంలోని కొత్తూరు వద్ద విషాదం నెలకొంది. ట్రాక్టర్ బోల్తా పడి వలస కూలి మృతి చెందాడు. ఆటోను తప్పించబోయి అదుపుతప్పి ట్రాక్టర్ కాలువలో పడింది అయితే ట్రాక్టర్లో 19 మంది కూలీలు ఉండగా.. ప్రమాదంలో 8 మందికి గాయాలయ్యాయి. అయితే ఈ ఘటనాలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మృతుడు ఉత్తరప్రదేశ్‌లోని పిలివి ప్రాంతానికి చెందిన సుసీన్ సర్దార్ (30)గా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ రంగనాథ్ గౌడ్ దర్యాప్తు చేపట్టారు.

## బాల్య వివాహాలపై అవగాహన

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ముంగుమూరు పంచాయతీ అంగన్వాడి కేంద్రం నందు శనివారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. బాల్యవివాహాలు చేసుకోవడం సాంఘిక దురాచారమని సీడీపీఓ సౌజన్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ సౌజన్య మాట్లాడుతూ.. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహం వల్ల బాలికలకు విద్య, వైద్యం, రక్షణ ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, బాలికలు అంటున్న కలలు నెరవేరవని తెలిపారు. బాల్య వివాహం చేసిన వారి తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని వారి ఎవరు ప్రోత్సహించరాదని, మాలికలను చదివించి వారి ఉన్నత శిఖరాలకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కె.లలితమ్మ, సూపర్వైజర్ కోటేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ పోలీసుల దాడులు



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని సదావరి పాలెం –సెంటర్‌లో శనివారం వన్ టౌన్ ఎక్సైజ్ ఎస్ఐ మురళీకృష్ణ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. పాపర్లపాటి రవి వ్యక్తి తన కూల్ డ్రింక్ షాప్‌లో విక్రయిస్తుండగా దాడి చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నిబంధన విరుద్ధంగా మద్యంను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.

## టంగుటూరుకు ప్రముఖుల నివాళి

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఈదూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత టంగుటూరు పెద్ద శ్రీనివాసుల రెడ్డి అంత్యక్రియలు శనివారం కుటుంబ సభ్యులు ఆత్మీయులు బంధుమిత్రులు రాజకీయ పార్టీల నేతల అశ్రునయనాల మధ్య నిర్వహించారు. స్థానిక నేత టంగుటూరు పద్మనాభరెడ్డితో కలిసి, మాజీ మంత్రి కాకాణి, మాజీ ఎమ్మెల్యే సివి శేషారెడ్డి, మాజీ సహకార బ్యాంక్ చైర్మన్ కోడూరు శ్రీనివాసులురెడ్డి, బాబు నాయుడు, గుడ్లూరు వెంకయ్యనాయుడు ప్రముఖులు నివాళి అర్పించి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులురెడ్డితో సుదీర్ఘ రాజకీయాలు నడిపిన సివి శేషారెడ్డి మృత దేహంపై కాంగ్రెస్ పతాకం కప్పి ఆయనతో గల స్నేహ సంబంధాలను నెమరేసుకున్నారు.

## నేడే మినీ స్టేడియంలో కబడ్డీ ఎంపిక

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక విశ్వోదయ ఇంజనీరింగ్ కళాశాల పక్కన ఉన్న మినీ స్టేడియం గ్రౌండ్‌లో పురుషులు, బాలికల కబడ్డీ పోటీలు నిర్వహించబడనని కబడ్డీ అసోసియేషన్ గద్దె వెంకటేశ్వర్లు సెక్రెటరీ వి.శ్రీనివాసులు, కృష్ణమూర్తి తెలిపారు. ఈఎంపికలో క్వాలిఫై అయిన జట్లను ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో జరుగు 71వ సీనియర్ కబడ్డీ పోటీలలో స్టేట్ మీట్ టోర్నమెంట్లో పాల్గొనడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ క్రీడల పూర్తి వివరాలు ఈ 9440503540 ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలసిందిగా కోరుచున్నారు.

## విద్యార్థినీ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ సహాయ సహకారాలతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ప్రగతి చారిటీస్ ఆధ్వర్యంలో విద్యార్థుని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింహపురి సోషల్ సర్వీస్ ఫౌండర్ షేక్ నయంతుల్లా మాట్లాడుతూ.. గతంలో ప్రగతి చారిటీస్ నందు ఎన్నో సేవా కార్యక్రమాలు దాతలు సహకారంతో ఫౌండేషన్ సభ్యుల సహకారంతో చేయడం జరిగింది. అదేవిధంగా ఈరోజు ప్రగతి చారిటీస్‌లో విద్యార్థిని విద్యార్థులకు దాదాపు 150 మందికి దుప్పట్లు పంపిణీ చేయడంతో సంతోషాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఎటువంటి అవసరం ఉన్న సింహపురి సోషల్ సర్వీస్ తెలియజేయండి దాతల సహకారంతో ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింహపురి సోషల్ సర్వీస్ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గర్భ కోశ వ్యాదుల పశు వైద్య శిభిరం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని శంఖవరంలో శనివారం రాష్ట్రీయ గోకులమిషన్ సౌజన్యంతో ఉచిత గర్భకోశ వ్యాదుల పశువైద్య శిభిరం జరిగింది. 69 పశువులకు పరిక్షలు నిర్వహించి అవసరమైన పశువులకు మందులు మినరల్ మిక్చర్ పంపిణి చేశారు. 48 లేగ దూడలకు నట్టల నివారణ మందులు తాపించారు. 75 శాతం రాయితీపై పశుగ్రాసం విత్తనాలు పంపీణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో పశు పోషకులకు పశు పోషణ పాడిపరిశ్రమపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారులు టి.సోమయ్య, డి.శ్రీనివాసరావు కె.కోటేశ్వరరావు పారా సిబ్బంది పశు వైద్య సేవకులు పాల్గొన్నారు.

## శుద్ధిజల కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం గ్రామ ఎస్సీ కాలనీలో శనివారం శుద్ధిజల కేంద్రం ఏర్పాటుకు ఎంపీడీవో అప్పాజీ గ్రామస్తులతో కలిసి స్థల పరిశీలన చేశారు. కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో గ్రామస్తులంతా కలిసి ఇటీవల ఎంపీడీవోకు వినిపత్రం అందజేశారు. అందులో భాగంగా స్థల పరిశీలించి శుద్ధిజల కేంద్రం ఏర్పాటు చేసి కాలనీ వాసుల తాగునీటి కష్టాలు తీర్చేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటీడీపీ ఇన్‌చార్జ్ రెడ్డిబత్తిన ఉమాసాయిరాం, అదుసుమల్లి వెంకటేశ్వర్లు, గొల్లపల్లి భాస్కర్, రెడ్డిబత్తిన నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ డిఫెన్స్ గురించి అవగాహన సదస్సు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** శనివారం సర్వీస్ హోమ్‌లో కూడా అక్కడ ఉన్న ఇన్ మినిట్స్‌కి సెల్ఫ్ డిఫెన్స్ గురించి, మైనరు బాలికలు వారిపై జరుగుతున్న అత్యాచారాల గురించి అవగాహన కల్పిస్తూ వారు జాగ్రత్తగా ఉండాలని విషయంలో అవగాహన కల్పించడం జరిగింది. సెల్ఫ్ డిఫెన్స్ గురించి హెల్ప్ లైన్ నంబర్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో సర్వీస్ హోమ్ మేనేజర్, స్రవంతి, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ షహనాజ్, సిబ్బంది పారామెడికల్ లీలావతి పాల్గొన్నారు.

### జార్ఖండ్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు సందర్భంగా

# నెల్లూరు జిల్లాలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** వయనాడు ఎంపీగా ప్రియాంక గాంధీ, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించిందని నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి తెలిపారు. విజయానికి గుర్తుగా స్థానిక ఇందిరాభవన్‌లో శనివారం నాయకులు కార్యకర్తలు మిఠాయిలు, బాణసంచా కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. నాలుగు లక్షలపైగా మెజారిటీ వయనాడు నియోజకవర్గంలో ప్రియాంక గాంధీకి ప్రజలు ఇచ్చి బ్రహ్మరథం పట్టారని అదేవిధంగా జార్ఖండ్ రాష్ట్రంలో సంపూర్తిగా కాంగ్రెస్‌ను ఆహ్వానించారని తెలియజేశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో అనేక అక్రమాలకు బీజేపీ కూటమి పాల్పడినదని, రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశమంతటా విజయ్ దుందుభి మోగిస్తుందన్నారు. న్యాయవంతమైన పాలన దేశంలో రాహుల్ గాంధీ సారథ్యంలో కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏటూరి శ్రీనివాసులురెడ్డి, పీసీసీ మెంబర్ బాల సుధాకర్, మీడియా ఇంచార్జ్ అద్వకేట్ కే.సంజయ్‌కుమార్, అల్లావుద్దీన్, గణేష్, మల్లికార్జున్ రెడ్డి, షేక్ హుస్సేన్ భాష, ఇర్ఫాన్, రాజా ఎన్ఎస్‌యుఐ, కిషోర్, ఆదినారాయణ అష్రాఫ్ హనీఫ్ ఆయుబ్ ఖాన్ రిజ్వానా, భానుదాసు రహమతుల్లా, మస్తాన్, రాజేష్, బద్రి, శ్రీను, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు మహిళల సమస్యలు పరిష్కరించాలి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీలో పొదుపు మహిళల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నెల్లూరు నగర కమిటీ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధమ్మకు అర్జీని సమర్పించారు. మూడు లక్షల పైన తీసుకున్న రుణాలకు వడ్డీ మాఫీ చేయడం లేదని, వడ్డీ మాఫీ, రుణమాఫీ సక్రమంగా అమలు చేయాలని, బ్యాంక్ లింకేజీ రుణాల సందర్భంలో బలవంతంగా ఇన్సూరెన్స్ వసూలు చేస్తున్నారని పొదుపు మహిళలపై అధికారుల దురుసు ప్రవర్తన అరికట్టాలని, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని స్థానిక యూనిట్లను ప్రారంభించాలని, ఆర్పీలకు కనీస వేతనం అమలు చేయాలనీ రాజకీయ నాయకుల వేధింపులు అరికట్టాలని, ఆన్‌లైన్‌లో లేని సభ్యులందరికీ, నమోదు చేసేంత వరకు అధికారుల ఆర్థరైజేషన్‌తో ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేసేలా చూడాలని కోరారు. 53, 54 డివిజన్‌లలో ప్రభుత్వ బ్యాంకుని ఏర్పాటు చేయాలని, అన్ని బ్యాంక్‌లలో పొదుపు మహిళలకు ఎంట్రీలు రెగ్యులర్గా చేయించాలని, సభ్యురాలు చనిపోయిన లేదా భర్త చనిపోయినా బ్యాంకులో తీసుకున్న రుణాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి షేక్. మస్తాన్ బీ, నగర కార్యదర్శి కత్తి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టిన మహారాష్ట్ర ప్రజలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం, ఫతేఖాన్ పేటలోని తన కార్యాలయంలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా న్యాయవాద మిత్రులతో కలిసి స్వీట్లు పంచుకోవడం జరిగింది. అనంతరం కేంద్ర ప్రభుత్వ న్యాయవాది దాసరి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పన్నిన కుల రాజకీయాల కుతంత్రాలను మహారాష్ట్ర ప్రజలు తిప్పి కొట్టి గట్టి గుణపాఠం చెప్పారని రాబోయే రోజులలో అన్ని రాష్ట్రాలలో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన అన్నారు సబ్కా సాత్ సబ్ కా వికాస్ సబ్కా విశ్వాస్ ఏ లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని మహారాష్ట్ర ప్రజలకు భారతీయ జనతా పార్టీపై, ప్రధాని గౌరవ శ్రీ నరేంద్ర మోడీపై గల విశ్వాసానికి నమ్మకానికి చిహ్నామే కొనియాడారు. దేశంలోని పెద్ద రాష్ట్రాలలో ఒకటైన మహారాష్ట్రలో విజయం సాధించడం వలన దేశవ్యాప్తంగా మోడీ చరిస్మా బలపడింది.. అనడానికి ఇది నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పూన మల్లీ రామకృష్ణ, చిలకా ప్రవీణ్, ప్రదీప్, సునీల్, రాము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి 99వ జన్మదినం సందర్భంగా అన్న ప్రసాద వితరణ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఉన్నటువంటి శ్రీ సత్య సాయి అక్షయ సేవా ట్రస్ట్ నందు శనివారం శ్రీ సత్యసాయి 99వ జన్మదిన సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రెసిడెంట్ కందికట్ల రాజేశ్వరి బలరామ నాయుడు మాట్లాడుతూ.. శ్రీ సత్యసాయి అక్షయ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా నిర్విరామంగా అన్న ప్రసాద వితరణ చేయడం జరుగుతుంది. హాస్పిటల్‌కి వచ్చే పేషెంట్లు వారి బంధువులకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నాం ఇలాంటి కార్యక్రమం ప్రతిరోజు జరుగుతుంది. వచ్చే ఏడాది 100వ పుట్టినరోజు ఘనంగా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ సురేష్‌బాబు, గౌరవ అధ్యక్షులు టీవీ సుబ్బారావు, జి.అరుణ్ కుమార్, పి.అనురాధ, గణేశం సుమంత్ నలబోలు బలరామ నాయుడు. బివిఎల్ నరసింహారావు. అరిగెల సాయి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సులభ రీతిలో భోధన చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు సులభ రీతిలో భోదన చేయాలనీ మండలం విద్యాశాఖ అధికారి-1 షేక్ మస్తాన్ వలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యాదవ పాలెం పాఠశాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అన్ని తరగతుల విద్యార్థుల పఠన, అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలు బాగున్నవని ఉపాధ్యాయురాలని అభినందించారు. పాఠశాల యొక్క అన్ని రికార్డులను పరిశీలించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనం పరిశీలిస్తూ విద్యార్థులకు రుచి శుచికరంగా మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్న మధ్యాహ్న భోజన కార్యనిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ కళాశాలల పోటీలకు తరలిన విద్యార్థులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో రెండవ, మూడవ సంవత్సరం మొదటి సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు శనివారం అచార్య ఎన్టీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శ్రీకాకుళం జిల్లాలో నిర్వహించే చివరి దశ అంతర్ కళాశాలల ఆటల పోటీలకు తరలివెళ్లారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి వైరా వ్యవసాయ కళాశాలనందు ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించే కాలేజ్ స్పోర్ట్స్, గేమ్స్ అండ్ కల్చర్ మీట్‌కు కళాశాల నుంచి 30 మంది విద్యార్థులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

## వివేకానందా కాలేజీలో ఎన్‌సీసీ డే వేడుకలు




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని వివేకానంద జూనియర్, డిగ్రీ కాలేజీలో ఎన్ సీసీ డే వేడుకలు ఘనంగా జరిగాయి. నెవెల్ ఎన్‌సీసీ బికమాండింగ్ ఆఫీసర్ గణేష్ గోదం గవే ఆదేశాల మేరకు రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్‌సీసీ విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. క్రమశిక్షణ, నిబద్ధతకు ఎన్‌సీసీ మారుపేరని, ఇందులో చేరిన వారందరూ క్రమశిక్షణతో ఉంటారని వెల్లడించారు. ఈ సందర్భంగా బెస్ట్ క్యాడర్ అవార్డు వెంకటేష్‌కి అందజేశారు. కార్యక్రమంలో సెవెల్ ఆఫీస్ స్టాఫ్, కళాశాల కర్పండెంట్స్ విష్ణు, దినేష్, డీన్ శ్రీకర్ రెడ్డి, ప్రిన్సిపల్స్ ప్రభాకర్, రమణ, కళాశాల సిబ్బంది, విద్యారులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వనభోజనాల కార్యక్రమం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం జలాశయం వద్ద వెలసి ఉన్న శ్రీసిద్ధేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం కార్తీక మాసం సందర్భంగా మహిళా భక్తులు కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పొంగళ్లు నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. స్వామివారికి కాయాకర్పూరం అందజేసీ మొక్కులు తీర్చుకొన్నారు. అనంతరం ఉసిరిక చెట్టు కింద సహపంక్తి భోజనాలు చేశారు.

# విద్యార్థులకు బాల్యవివాహాలపై అవగాహన

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో అంగన్వాడి సూపర్వైజర్ శకుంతల ఆధ్వర్యంలో విద్యార్థినిలకు బాల్య వివాహాలపై అవగా హన కల్పించారు. బ్యాడ్, గుడ్ టచ్, పలు విషయాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఎంఈఓ రత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చేసు కుంటే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతా యని తెలిపారు. చిన్న వయసులో పెళ్లి చేసు కుంటే గర్భం దాల్చడానికి శరీరం సహక రించద న్నారు. బాల్య వివాహాలు మేనరికం పెళ్లిళ్లు చేసు కుంటే పుట్టే పిల్లలు అనారోగ్యంతో పుడతారని తెలిపారు. మానసికంగా శారీరకంగా, ఆర్థికంగా ఎదిగిన తర్వాతే పెళ్లి చేసుకోవాలని సూచించా రు. బంగారు భవిష్యత్తును పాడుచేసుకోకుండా ఉన్నత చదువులు చదువుకుని ఆర్థికంగా స్థిరప డినప్పుడే పెళ్లిచేసుకోవాలన్నారు. బాల్య వివాహం పై ప్రజలందరకు అవగాహన కల్పించాల్సిన అవ సరం ఎంతైనా ఉందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే 1089 సమాచారం ఇవ్వాలన్నారు. బాల్యవివాహం నియంత్రించడా నికి ప్రతి ఒక్కరు ముందుకురావాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పద్మ, ఉపాధ్యా యురాలు ప్రవీణ కుమారి, అంగన్వాడీ కార్యకర్త సుమలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పెడ ద్రోవ పడుతున్న యువతకు కాపాడండి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఎస్ టు సినిమా థియేటర్ నుంచి విజయమహల్ గేటు వరకు జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను అరి కట్టాలని, తెలిసీ తెలియక న్యూడ్ కాల్ ఉచ్చులో పడొద్దని, ఒకవేళ పడినా యువత బెదిరింపులు కాల్స్ పై నేరుగా పోలీసులను సంప్రదించేటట్టు అవేర్నెస్ ప్రోగ్రాం చేపట్టాలని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల శనివారం అడిషనల్ ఎస్పీ సౌజన్యని కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువతను ఉద్రేకపరుస్తూ అనేక యాప్స్, న్యూడ్ కాల్స్ ద్వారా వాళ్ళ నగ్నవీడియో రికార్డు చేసి బెదిరించి వారికి పరిచయం ఉన్న వ్యక్తులకు ఆ వీడియోలను పంపించి బెదిరింపుల వల్ల యువత దిక్కుతోచని పరిస్థితుల్లో ఇంటా బయట దొరికిన డబ్బు, నగలు అమ్మి వారికి ముట్ట చెబుతున్నారు. ఎంత డబ్బు ఇచ్చినప్పటికీ వారు సాటిస్ఫై కాక ప్రెజర్ చేయడంతో చేయాల్సిన తప్పుడు పనులన్నీ చేసి ఆత్మహత్యతో ప్రాణాలు తీసుకునేదాకా వెళుతున్న యువతను కాపాడా ల్సిన అవసరం ఉందని అడిషనల్ ఎస్పీకి తెలియజేశారు. అసాంఘిక ఆప్స్,న్యూడ్ కాల్స్ నిషేధించాలని సన్మార్గంలో యువత నడిపించేందుకు కౌన్సిలింగ్ వీడియోలను కౌన్సిలింగ్ సమావేశాలను ఏర్పాటు చేస్తే మంచిదని తెలిపారు. వీటిపైన సమగ్ర వివరణ తో రిపోర్ట్ కూడా ఇస్తామని తెలిపారు. అదేవిధంగా ఎస్-2 సినిమా హాల్స్ నుంచి విజయ మహల్ గేటు వద్ద వరకు జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలకు వలన యువత పాడవుతుంది. వాటి గురించి కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అడిషనల్ ఎస్పీ స్పందిస్తూ గతంలో మీరు ఇచ్చిన గంజాయి కేసుకు సంబంధించిన కూడా ఒక సర్వే నిర్వహించి కట్టడి చేస్తున్నామని వీటి గురించి కూడా సమగ్ర సమాచారం అందజేస్తే కచ్చితంగా అసాంఘిక కార్యక్రమాలపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# శిథిలావస్థకులో ఓవర్ హెడ్ ట్యాంక్‌లను తీసివేయండి

## కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావ్య క్రిష్ణా రెడ్డి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం చుట్టుపక్కల గ్రామాల్లో పాత కాలంలో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకులు శిథిలావస్థకు చేరిన వాటిని గుర్తించి వెంటనే కూల్చివేతల కార్యక్రమం చేపట్టాలని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణా రెడ్డి కోరారు. జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ప్రజా సమస్యలపై కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణా రెడ్డి శనివారం గళం విప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్నపిల్లలు ఆటలు ఆడే సమయంలో శిథిలావస్థలోని ఈ ట్యాంక్‌ల వలన ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. డబ్బు కంటే ప్రాణం విలువైనదని తెలిపారు. పలు ఓవర్ హెడ్ ట్యాంకులకు నిచ్చెనలు లేకపోవడం వల్ల శుభ్రపరచడం జరగడం లేదని, ఫంగస్ ఏర్పడి ప్రజారోగ్యం పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. సీపీడబ్ల్యుఎస్ స్కీం నిధులు ఉన్నప్పటికీ టెండర్లు పిలవడంలో అలసత్వం వహించడం మంచిది కాదన్నారు. నీటిని శుద్ధి చేసి బ్లీచింగ్ చల్లకపోవడం వల్ల గిరిజనులు ఎర్రటి అపరిశుభ్ర నీరు తాగుతున్నారని తెలిపారు. నోరు తెరిచి అడగలేని అభాగ్యులు గిరిజనులని వారి పట్ల మానవతా కోణంలో ఆలోచిద్దామని పిలుపునిచ్చారు. ప్రత్యేకించి అల్లూరు మండలం అనేక గిరిజన కాలనీలో ఇదే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.



# కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలంలోని విశ్వనాథ రావుపేట పంచాయితీ రామస్వామి పాలెంలోని శ్రీ కోదండరామ స్వామి దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులు అయ్యప్ప భక్త సమాజానికి అన్నసంతర్పణ కార్యక్రమం ప్రత్యేక పూజా కార్యక్రమాలను తెలుగుదేశం పార్టీ నాయకులు గురుస్వామి, లేళ్ళపల్లి వెంకట కిషోర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి వెంకట కిషోర్ మాట్లాడుతూ.. శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం ఆలయం నందు ప్రతి శనివారం ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తుల సహకారంతో భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, అయ్యప్ప భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటానికి సిద్ధం కండి.. సీపీఎం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** 26వ తేదీ మహాధర్నా చేపట్టనున్నట్లు సీపీఎం నాయకులు మల్లికార్జున తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెం సీపీఎం కార్యాలయంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను సీపీఎం నాయకుల తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నల్ల చట్టాలను తీసుకుని వచ్చి రైతులను ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. అన్నిటిని ప్రైవేటీకరణ చేస్తూ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు స్మార్ట్ మీటర్లను పెట్టమని చెప్పి నేడు అధికారంలోకి వచ్చాక స్మార్ట్ మీటర్లను బిగిస్తూ రైతులపై పెను భారాన్ని మోపుతుందన్నారు. ఈ విషయాలపై దేశవ్యాప్తంగా రేపు రాజ్యాంగ దినోత్సవం నాడు మహాధర్నా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# సమస్యలపై మాట్లాడిన చేజర్ల ఎంపీపీ



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలోని పలు సమస్యలను శనివారం జరిగిన నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ సమావేశంలో చేజర్ల మండల పరిషత్ అధ్యక్షులు తుమాటి విజయభాస్కర్ రెడ్డి ప్రస్తావించారు. చేజర్ల ఆదురుపల్లి ప్రధాన రహదారిలో దక్షిణ కాలువపై వంతెన ప్రమాద భరితంగా ఉందని తెలుపుతూ అదే కాలువలో అదే శాఖకు చెందిన లస్కర్ తూలిపడి మృతి చెందాడని సభ దృష్టికి తెచ్చారు. అలాగే మండలంలో పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాల సమస్య ఉందని చాలా ఏళ్ల క్రితం నాటిన నాటిన స్తంభాలు ప్రమాద భరితంగా ఉన్నాయంటూ నూతన స్తంభాలు కొరకు పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించిన ఫలితం లేదని తెలుపుతూ సమస్యల పరిష్కారానికి ఎవరో చూపాలని సభలో పాల్గొన్న దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

## ముగ్గురు వార్డు సభ్యులు వచ్చారు..

# సమావేశం వాయిదా పడింది..

● పంచాయతీ కార్యదర్శి జగదీష్ ప్రకటన



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు గ్రామపంచాయతీ సాధారణ సమావేశానికి ముగ్గురు వార్డు సభ్యులు మాత్రమే హాజరు కావడంవల్ల కోరం లేక సమావేశాన్ని వాయిదా వేయడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి జగదీష్ తెలిపారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా వార్డు సభ్యులు షఫీ, మణి, వెంకటేశ్వర్లు హాజరు కాగా మిగిలిన వారు హాజరు కాలేదు. అజెండాలో రూపొందించిన అంశాలపై చర్చకు సభ్యులు లేకపోవడంతో సమావేశం వాయిదా వేయాల్సి వచ్చిందని పంచాయతీ సెక్రెటరీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తులను అలరించిన బృందగానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మన సంస్కృతి కళా సంస్థ ప్రధాన కార్యదర్శి కలకట రెడ్డెప్ప నేతృత్వంలో భక్తి గీతాలు ఆలకించి భక్తులను అలరించారు. శుక్రవారం విజయ వాడలోని శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని కళావేదిక ఆలయ ప్రధాన కార్యనిర్వాహణా ధికారి రామారావు, డిప్యూటీ కమిషనర్ రత్నంరాజు సహకారంతో తిరుపతికి చెందిన 12 మంది గాయనీ, గాయకులచే సాయంత్రం 6:30 నుంచి 8:30 గంటల వరకు భక్తి, భజన కీర్తనలను, పాటలను బృందగానంగా ఆలపించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో డిప్యూటీ కమిషనర్లు ప్రధాన కార్యదర్శి రెడ్డెప్పను, వారి బృంద సభ్యులను అభినందించి ఘనంగా సత్కరించారు.

## సదరం క్యాంపు ఏర్పాటు చేయాలి



**కుప్పం, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో ప్రత్యేక ప్రతిభావంతులు దాదాపు 1,550 మంది సదరం స్లాట్ నమోదు చేసుకున్నారని, కుప్పంలో సదరం క్యాంపు ఏర్పాటు చేయాలని కడ పీడీ వికాస్ మర్మతు వినతి పత్రం అందజేశారు. డిసెంబర్ రెండో వారంలో సదరం క్యాంపు ఏర్పాటు చేస్తామని పీడీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, కౌన్సిలర్ సోము శేఖర్, వేణుగోపాల్, గిరి, లోకనాదం,శ్రీనివాసులు తదితరులు వినతి పత్రం అందజేశారు.

## జనసేనా శంఖారావం యాత్రను విజయవంతం చేయండి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** జనసేన శంఖారావం యాత్రను విజయవంతం చేయాలని పుంగనూరు నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు ఇటీవలే పవన్‌కళ్యాణ్ సమక్షంలో జనసేనా పార్టీలో చేరినవేణు గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరులో25-11-2024 సోమవార జనసేనా శంఖారావం యాత్ర బాలాజీ థియేటర్ దగ్గర ఉదయం 10 గంటలకు ప్రారంభమై 1గంటల వరకు ఎన్టీఆర్ సర్కెల్ వరకు జరుగుతుందని ఆయన తెలిపారుఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా జనసేనా పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరి ప్రసాద్ తిరుపతి ఇన్చార్జి కిరణ్ రాయల్, సివిల్ సప్లైస్ డైరెక్టర్ శివ దత్ , ఏపీఐసీ సిడైరెక్టర్ మైఫోర్స్ మహేష్ హాజరవుతారు పుంగనూరు నియోజక వర్గ జనసేనా నాయకులు, మండలనాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు, పాల్గొని జనసేన శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరుతున్నామన్నారు. ఈ కార్య క్రమంలో జనసేనా నాయకులు చిన్నారాయల్, పగడాల రమణ, శివకుమార్‌రెడ్డి, విరూపాక్ష, నరేంద్రరెడ్డి, నరేష్, చైతన్య, చిన్నా, జయపాల్ రెడ్డి, భాస్కర రెడ్డి, వెంకటరమణ రెడ్డి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య రక్షణపై సదస్సు




**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని మదర్‌థెరిసా ఎంసీఏ కళాశాలలో శనివారం మహిళా సాధికారికత ఆరోగ్య రక్షణ అనే అంశం పైన ఒక రోజు జాతీయ సదస్సును నిర్వహించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. కుప్పంలోని ఫెమి9 కంపెనీ సీఈవో అనంత్ ముఖ్య అతిథిగా విచ్చేసి మహిళా సాధికారకతపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే కాక ఆరోగ్య సంరక్షణకు మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలు సలహాలను సూచనలను తెలిపారు. ఎంసీఏ కళాశాల విద్యార్థులతో పాటు ఇతర కళాశాల విద్యార్థునులు మొత్తం150 మందిఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులతో పాటుగాకళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు, చైర్మన్ ఎమ్మార్ సునీల్, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, డాక్టర్ రాజ్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రభాకర్ నాయుడు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేకపూజలు

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని కుందుకూరు, అలిమిలి గ్రామాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో కనుమరాయకొండ పై వెలసియున్న శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో శనివారం ఉదయం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ (అన్నదానం)లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. దేవస్టానం కమిటి ఆధ్వర్యంలోశ్రీ లక్ష్మీ నారసింహ స్వామి దేవస్థానం వెలసిన కనుమరాయకొండ మార్గం ఇరువైపు లా మొక్కలను నాటారు. ప్రతి శని వారం ఆలయంలో స్వామివారికి విశేష పూజలు భక్తులకు మధ్యాహ్నం, రాత్రి అన్నదాన జరుగుతుందని భక్తు లు కోరిన కోర్కెలు తీర్చే కనుమరాయ కొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించి తరించాలని ఆలయ నిర్వాహకులు కోరారు.



## ఆరోగ్యకర జీవనం సమాజానికి మార్గదర్శకం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కాలుష్య నివారణతో పాటు ప్రకృతి పరిరక్షిస్తూ ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను అలవర్చుకుని ఆరోగ్యకరమైన జీవితం సాగించినప్పుడే సమాజానికి శ్రేయస్కారంగా



ఉంటుందని శ్రీపద్మావతి మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో ఘనంగా ఎన్ సిసి దినోత్సవాన్ని నిర్వహించి విద్యార్థులచే పరిసరాలను శుభ్రపరిచారు. ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఒక చెట్టును నాటి పర్యావరణానికి రేపటి తరాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. చెట్లు నాటడం వల్ల కాలుష్యం నివారించవచ్చని తద్వారా ఆరోగ్యవంతులుగా జీవించవచ్చున్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో పరిశుభ్రపరిచి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి సీటిఓ సుహాసిని, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ భద్రమణి, వార్డెన్ హేమలత, డిప్యూటీ వార్డెన్లు నాగ పద్మ, సాయికుమారి, డాక్టర్ లక్ష్మి, అధ్యాపకులు డాక్టర్ సుజాతమ్మ, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ కె పి పద్మజ, విజయ, డాక్టర్ భారతి, జ్ఞాన ప్రసూన, డాక్టర్ వరప్రసూన, డాక్టర్ శ్రీలక్ష్మి విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బెల్టు షాపులు నిర్వహిస్తే బెల్టు తీస్తాం...



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వెంకటగిరి బాలాయపల్లి, దక్కిలి మండలాల లోని క్లస్టర్ లపై శనివారం నాడు ఎక్సైజ్ శాఖ మెరుపు దాడులు చేశారు. విజయవాడ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ అమరావతి విజయవాడ వారి ఆదేశాలు మేరకు గూడూరు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ సీఐ, వెంకటగిరి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ లు తన సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించామని తెలిపారు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్నెంట్ సి ఐ ఊహ మాట్లాడుతూ, పాత గంజాయి ముద్దాయిల ఇళ్లతో పాటు, అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించగా గంజాయి గానీ మత్తు పదార్థాలు గానీ దొరకలేదని ఆమె అన్నారు. అనంతరం అరవ-పాలెం, నాగులగుంటపాలెం, బ్యాండ్ పాలెం లలో దాడులు నిర్వహించామని అక్కడ కూడా ఎలాంటి నాటుసారా తయారీ బట్టీలను కనుగొనలేదని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్నెంట్ సి ఐ ఊహ అన్నారు. వెంకటగిరి,బాలాయపల్లి, దక్కిలి మండలాల్లో బ్రాందీ షాపులను తనిఖీ చేసి, షాపు యజమానులకు తగు సూచనలు ఇచ్చామని ఆమె అన్నారు. బెల్టు షాపులు గానీ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అనంతరం ఊహశ్రీ విశ్వోదయ కళాశాలలో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించామని ఊహశ్రీ తెలిపారు.



## జాబ్ మేళా ద్వారా 22 మందికి ఉద్యోగ అవకాశం

**- జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యం.గుణశేఖర్ రెడ్డి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడప్ డి.ఆర్.డి.ఎ సంయుక్తంగా నవంబర్ నెల 23వ తేదిన శనివారం స్థానిక చిత్తూరు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యం.గుణశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా చిత్తూరు ఎన్ఏసి ఇంచార్చ్ విజయ్ కుమార్, చిత్తూరు అదనపు జిల్లా నైపుణ్యాభివృది అధికారి ఏకాంబరం రెడ్డి, ఎంప్లాయిమెంట్ స్టాఫ్ లోకేశ్వరి, ఏపీ ఎస్ఎస్‌డిసి జిల్లా ప్లేసేమెంట్ అధికారి చైతన్య, ఏపీ ఎస్ఎస్‌డిసి హెచ్ఆర్ అండ్ ఏంఐఎస్ వేణు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ నాగరత్నమ్మ, ఎన్ఏసి సిబ్బంది పాల్గొనారు. ఈ జాబ్ మేళాలో నాలుగు బహుళ జాతీయ కంపెనీలు కీర్తి మెడివల్స్ స్టోర్ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్ ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, జీప్టో, పెటమ్ వారు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 41 మంది హాజరైయారు వారిలో 22 ఉద్యోగ అవకాశాలు పొందారు.

## జాతీయ కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా కోటీశ్వరులు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** జాతీయ కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా పలమనేరు పట్టణం రంగాపురానికి చెందిన కే.కోటీశ్వరులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని జాతీయ కాపు సంఘం వ్యవస్థాపకులు కర్ణమురళి కృష్ణ నాయుడు తెలియజేశారు.ఈ పదవికోటీశ్వరులకు ఇవ్వడంతోబాస్ సంఘం అధ్యక్షులు రూపేష్, దైవప్రసాద్, కిరణ్, డిసిసి అధ్యక్షులు సుధాకర్, పి జేసీ బాబు,గాజుల చంద్ర, చెంచు రెడ్డి, ఏకే మూర్తి,పిఆర్వో శ్యామ్, జిల్లేడు అరుణ్ కుమార్, రఘునాథ్, ముని రాజా, గణేష్, శివకుమార్, సుదర్శన్ బాలాజీ, పుష్పాల వెంకటేశ్వర్లు, సుబ్బ నాగయ్య, పూల చైతన్య మోహన్, హేమంత్, డాక్టర్ జనార్ధన్, గంటవూర్ చంద్ర,శ్రీధర్, సుబ్రహ్మణ్యం, లక్ష్మీపతి, హరీష్, ఆర్టీసీ సుబ్రహ్మణ్యం, తదితరులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేవిరెడ్డి చెరువును సందర్శించిన వెలుగు ఏపీఎం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని దిగువపల్లి గ్రామపంచాయతీ యానాది కాలనీ,దేవిరెడ్డి చెరువు యస్టి కాలనీ ని సందర్శించిన వెలుగు ఏ.పి.యం సుబ్రమణ్యం,ఈ సందర్బంగా ఆయన గ్రామంలో గల మహిళలకు మహిళా స్వయం సహాయక సంఘాల పై అవగాహన కల్పించడం జరిగింది.అంతే కాకుండా ఈ అవగాహన అనంతరం రెండు స్వయం సహాయక సంఘాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.ప్రభుత్వం నుండి వీళ్ళకు రావలసి అన్ని పథకాలు ఇప్పిస్తామని ఆయన తెల్పారు.ఈ కార్యక్రమం లో సి.సి సుగుణ,సంఘమిత్ర హాజరైనారు.ఈ సందర్బంగా గిరిజన కుటుంబాలు ఇప్పటి వరకు మాకు స్వయం సహాయక సంఘాలను గురించి ఎవరూ తెలియజేయలేదని,అక్కడకు వచ్చి అవగాహన కల్పించిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 26 జిల్లా కేంద్రాలు ముట్టడి

**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు**




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మోదీ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ దేశ వ్యాప్తంగా జిల్లా కేంద్రాలు ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో శనివారం వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాలు ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన దడాల సుబ్బారావు మాట్లాడుతూ మోడీ పాలనలో వ్యవసాయ, కార్మిక రంగం కుదేలైందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేతన జీవులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి పని దినాలు 200కు పెంచాలన్నారు. దినసరి కూలీ రూ.600 ఇవ్వాలని సూచించారు. మోదీ పాలనలో మహిళలు, దళితులు, ముస్లిం మైనార్టీలపై దాడులు పెరిగిపోతున్నాయని వాపోయారు. ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రంలో ఈ తరహా దాడులు హెచ్చుమీరుతున్నా కూటమి సర్కారు నిద్ర నటిస్తోందని మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న అన్ని జిల్లా కేంద్రాల్లో జరిగే సంయుక్త కిసాన్ మోర్చా ధర్నాలో వ్యవసాయ, కార్మిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్, కార్యదర్శి హేమలత, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, గంధం మణి, గురవమ్మ, బాలకృష్ణ, ధనంజయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాలెం పల్లి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు నియోజకవర్గంలో అందరికీ ఆప్త మిత్రుడు ప్రజల మనిషి కృష్ణా నాయక్‌ను రాష్ట్ర ఉమ్మడి ప్రభుత్వం రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ కో-ఆపరేటివ్ డైరెక్టర్గా ఎంపిక చేసింది. మండలంలోని టిడిపి నాయకులు ఆయన నివాసంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మోపురి మోహన్, చదల వెంకటరమణారెడ్డి, ఈడిగపల్లి నరసింహులు, గాజుల రమణ, ఆనంద, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి పీఠంలో కాలభైరవ నవరాత్రి వేడుకలు

**- స్వామివారికి ఘనంగా శ్రీ మృత్యుంజయ కాలభైరవ హెూమం**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువు కట్ట సమీపంలో వెలసిన శ్రీ శక్తి పీఠంలో శనివారం కాలభైరవ నవరాత్రులు తొమ్మిదవ రోజు, శ్రీ కాలభైరవ స్వామి వారికి కుర్తాళం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతృశ్రీ రమ్యానందభారతీ స్వామి ఆధ్వర్యంలో వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో స్వామి వారికి అభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం 11,116 గారెలతో శ్రీ మృత్యుంజయ కాల భైరవ హెూమం నిర్వహించారు. పరమపూజ్య శ్రీ స్వామివారి, పూజ్యశ్రీ మాతాజీ వారి దర్శనాలు మంత్రోపదేశాలు, పూజ్య శ్రీ మాతాజీ కరకములములచే భక్తులకు ప్రసాదాలను పంచిపెట్టారు. శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతృశ్రీ రమ్యానందభారతీ స్వామి ఆధ్వర్యంలో స్వామి వారికి ముత్యములతో అలంకరణ గావించి, దుర్బారు సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం ఆలయ నిర్మాణ కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వన వేణుగోపాల స్వామికి విశేష పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడా రెడ్డి పల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి శనివారం విశేష పూజలు చేశారు. వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. అభిషేక పూజలు చేశారు. స్వామివారికి పాలాభిషేకం చేసిన అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడే వెలసి ఉన్న ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యనిర్వాహకులు శివకుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## చవటపల్లిలో రైల్వే మాజీ గేట్‌మెన్ గురవయ్య మృతి



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** మండలంలో పి. కొత్తకోట గ్రామ పంచాయతీ పరిధిలోని చవటపల్లి హరిజనవాడ నందు స్థిరనివాసం ఉన్న నాంపల్లి గురవయ్య (60) రైల్వే మాజీ గేట్ మెన్ శుక్రవారం మధ్యాహ్నం గుండిపోటుతో మృతి చెందాడు. మృతునికి భార్య సావిత్రమ్మ ఒక కుమారుడు ఎన్.వెంకటేష్, ముగ్గురు కుమార్తులు శ్యామల,కృష్ణవేణి ద్రాక్షవేణి లు ఉన్నారు. గురవయ్య కుటుంబ సభ్యులను పి.కొత్తకోట గ్రామ పంచాయతీ సర్పంచ్ అమర్ నాథ్ రెడ్డి, పూతలపట్టు మండల వై సి పి కన్వీనర్ నవీన్ రెడ్డిలు పరమాసించి హెూదా ర్చారు.

## దొంగతనాలకు ఇక చెక్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కార్వేటినగరం సిఐ హనుమంతప్ప ఎస్సై రాజ కుమార్ కార్వేటినగరం మండల పరిధిలో ఉన్న ఆలయాలు, మసీదులు, చర్చిలు మొదలగు ప్రదేశాలలో దొంగతనాలను అరికట్టడానికి స్మార్ట్ లాకులను ఏర్పాటు చేయతలచి మొదటి విడతగా 100 స్మాట్లాకులను ఇవ్వడం జరిగినది ఈ స్మార్ట్ లాక్ ల వలన ఎవరైనా దొంగతనాలు చేయ తలచి స్మార్ట్ లాక్ లను పగల కొట్టడానికి ప్రయత్నిస్తే అవి అలారం మోగి సిబ్బందిని అలర్ట్ చేయడమే కాకుండా ఇదివరకే అమర్చిన సీసీ కెమెరాల ద్వారా పట్టుకోవడానికి ఆస్కారం ఉంటుంది. ఇంకా ఎవరైనా తమ ఇళ్లకు కూడా స్మార్ట్ లాకులను పోలీసు వారు వారికి సహకరిస్తారు అని తెలుపడమైనది.

## తుప్పు పట్టి అధ్వానంగా మారిన స్వర్ణముఖి బ్యారేజీ గేట్లు

**- మూడు మాత్రమే పనిచేస్తున్నాయన్న ఏఈ**

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు స్వర్ణముఖి బ్యారేజ్ గేట్లు మూడు మాత్రమే పనిచేస్తున్నాయని వాకాడు ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. శనివారం వాకాడు మండల పరిషత్ కార్యాలయంలోని సాధారణ సర్వ సభ సమావేశంలో వాకాడు ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు మాట్లాడుతూ స్వర్ణముఖి బ్యారేజ్ గేట్లు మూడు మాత్రమే పనిచేస్తున్నాయని, మిగతా గేట్లన్నీ తుప్పు పట్టి ఉన్నాయని బ్యారేజీకి వరద ప్రవాహం ఉధృతమైతే బ్యారేజ్ గేట్లు మొరాయించడం తథ్యం అన్నారు, స్వర్ణముఖి నదిలో వరద ప్రవాహములో గేట్లు కొట్టుకుపోవాలి, లేదా వాకాడు దిగువ గ్రామం ముంపుకు గురయ్యే అవకాశం ఉన్నదని స్వయానా సంబంధిత ఏఈ బ్యారేజీ దుస్థితిని గూర్చి సర్వసభ్య సమావేశంలో ప్రకటించడం గమనారకం. స్థానిక శాసనసభ్యులు, ఇరిగేషన్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలన్నారు.

## పరిశుభ్రతపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి : ప్రిన్సిపల్




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులు పరిశుభ్రత పై అవగాహన పెంచుకొని, ఆరోగ్యకర సమాజానికి దోహదపడాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.టి.నారాయణమ్మ పిలుపునిచ్చారు. శ్రీపద్మావతి మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ శుద్ధ కళాశాల-సుందర కళాశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ టి నారాయణమ్మ హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన తీసుకుని రావడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. సమాజ సేవలో తమ వంతు బాధ్యతగా ప్రతినెల ఎన్ఎస్ఎస్ విద్యార్థులుచే సమీప గ్రామంలోని కొన్ని ప్రాంతాలలో దత్తత తీసుకొని, అక్కడ ప్రజలకు పరిశుభ్రత ఆహారం పై అవగాహన కల్పిస్తున్నారని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 అధికారిణి డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం ముడిపడి ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 అధికారిణి డా.దివ్యవాణి మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే మంచి ఆలోచనలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డా. సుజాతమ్మ, డా.మల్లేశ్వరి దేవి, డా.జయశ్రీ, డా.శిరీష, డా.వసుధ, డా. కె.పి. పద్మజ, డా.నాగ పద్మ, డా.జ్ఞాన ప్రసూన, డా.విజయ, డా.లక్ష్మి విద్యార్థినిలు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులకు నామినేటెడ్ పోస్ట్ పై చట్టం ప్రతిపాదన హర్షణీయం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఆల యాలలో ఏర్పాటు చేస్తే ఆలయ కమిటీ నిర్మాణాలలో విశ్వబ్రాహ్మ ణులకు అవకాశం కల్పిస్తూ చట్టం చేయాలని ప్రతిపాదించడం హర్షనీయమని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చేజర్ల మనోహరాచారి ఒక ప్రకటనలో తెలిపారు. గర్భాలయ మూలమూర్తితో సహా ప్రతిష్టాపనా యంత్ర సహిత దేవాలయ నిర్మాణంలో ప్రధాన భుమిక పోషించే విశ్వబ్రాహ్మణులను ప్రాతిపదికగా తీసుకొని వారి సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ అసెంబ్లీలో నామినేటెడ్ పోస్టులు చట్టానికై ప్రతిపాదించడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ఆమోదిస్తూ ఆలయ కమిటీలలో విశ్వబ్రాహ్మణులకు అవకాశం కల్పించి వారి అభ్యున్నతకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమాన్ని గురించి అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే కృష్ణవంశీ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**- జిల్లా పంచాయితీ అధికారిణి డి. సుశీల దేవి**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలి సచివాలయాన్ని శనివారం జిల్లా పంచాయితీ అధికారిణి డి. సుశీల దేవి ఆకస్మిక తనిఖీ చేశారు. స్వర్ణ పంచాయతీ, అపార్ ఆధార్‌లో భాగంగా ఓజిలి సచివాలయమును సందర్శించారు. సచివాలయాల్లో రికార్డులను పరిశీలిస్తూ శాఖల వారీగా సిబ్బంది పనితీరును పరిశీలించారు. సచివాలయంలో సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సచి వాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే సమయపాలన పాటించాన్నారు. హాజరు పట్టిక, రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు.సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో సచివాలయ సిబ్బంది ఉండి ప్రజలకు సేవలు అందించాలన్నారు. సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి యం.రేణుక, సంధ్య, సీనియర్ సహాయకులు కె.రవీంద్రబాబు, రవి,సచివాలయం సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని నడిరోడ్డులో ఉరితీయాలి




**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోటలో ఐధ్వా ఆధ్వర్యంలో శనివారం మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి భువనేశ్వరి మాట్లాడుతూ కలకతా ట్రైనీ డాక్టర్ ఘటన మరవకముందే విశాఖలో న్యాయ విద్యార్థినిపై జరిగిన దాడి మహిళలకు రక్షణ లేదని అర్థమవుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటనలకు పరిమితమవుతుంది కానీ ఆచరణలో ఏమాత్రం విచారణ జరపకుండా, శిక్షలు పడకుండా కొమ్ము కాస్తోందదని విమర్శించారు. హెూమ్ శాఖ మంత్రి ఒక మహిళాగా ఉన్నప్పటికీ మహిళలకు ఏమాత్రం న్యాయం జరగలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మహిళలకు, విద్యార్థులకు, చిన్నారులకు రక్షణ కల్పించాలని, మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చెయ్యాలని, మద్యం మత్తు పదార్థాలను నియంత్రించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా నిందితులను కఠినంగా శిక్షించాలని, విశాఖ నిందితులను శిక్షించి న్యాయ విద్యార్థినికి న్యాయం చేయాలని, ఇంటర్నెట్‌లో అస్లీల చిత్రాలను బంద్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు అనిత, శ్యామల, జీవితాలతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ థామస్‌కు మంత్రి సన్మానం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభకు నూతనంగా నియమింపబడిన ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్ కు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం ఘనంగా సన్మానించారు. విజయవాడ జిఆర్‌టి గ్రాండ్ నందు నూతనంగా నియమింపబడిన ప్రభుత్వ ఛీఫ్‌విప్, విప్‌లకు సత్కార సభను పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ నిర్వహించారు. సత్కార సభలో మంత్రి నాదెండ్ల మనోహర్, ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు, విప్ థామస్‌ను సత్కరించారు.



## తక్కువ ధరకే అందరికీ నాణ్యమైన వైద్యం



**శాంతిపురం, మేజర్ న్యూస్:** తక్కువ ధరకే అందరికీ నాణ్యమైన వైద్యం అందించాలని అందించాలనే లక్ష్యంతో పట్టణంలో నూతన బిఆర్‌డి క్లినిక్ ని ప్రారంభించినట్లు డా. బి.ఆర్ సురేష్ బాబు తెలిపారు. ఆదివారం నుండి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు క్లినిక్ ఉంటుందని తెలిపారు. ఈ క్లినిక్ నందు జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, కడుపు నొప్పి, షుగర్ పరీక్షలు, సంతానం లేని వారికి ప్రత్యేక చికిత్స, నెలసరి సమస్యలు, ఐయుఐ, సాధారణ కాన్పులు, నొప్పి లేని కాన్పులు, చెవి, ముక్కు, గొంతు కు సంబందించిన వ్యాధులు, చిన్న పిల్లలకు సంబంధించిన అన్ని కేసులకు చూడబడును. అంతేకాకుండా ల్యాబ్, గర్భిణీలకు సంబందించిన అన్ని స్కాన్లు, ఫార్మసీ సౌకర్యం కలదు. ఈ క్లినిక్ ప్రారంభోత్సవం సందర్భంగా బి.ఆర్.డి క్లినిక్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం నకు 250 మంది పైగా వచ్చారని తెలిపారు. ఈ క్లినిక్ ప్రారంభోత్సవానికి ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు , డా. హరిత ( గర్భకోశ వ్యాధి నిపుణులు ), డా. భవాని, డా. హేమంత్ నాయుడు, డా. దిలీప్ కుమార్ రెడ్డి, టీడీపీ, నాయకులు జడ్పిటిసి శ్రీనివాసులు మాజీ రెస్కో చైర్మన్ చక్రపాణి రెడ్డి ఎక్స్ ఎంపీపీ లు వెంకటేష్ పుష్ప మాజీ జెడ్పిటిసి శకుంతల మురళీమోహన్ రెడ్డి విజయ్ కుమార్ వెంకటాద్రి నాయుడు విజయరామిరెడ్డి ఉయ్యాల జయరాం రెడ్డి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనసూయ మాజీ సిడిసిఎంఎస్ చైర్మన్ ఎన్ శ్యామరాజు నాగభూషణ్ రెడ్డి జగన్నాథం బాబు రమణ బాబు రాజారాం కె చంద్రారెడ్డి జనసేన నాయకులు, యూత్ పాల్గొన్నారని తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని గూడూరుపల్లి సమీపంలో టిడ్కో ఇండ్లు దగ్గర ఆదివారం భారత స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి సందర్భంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం హెల్త్ ఎడ్యుకేషనల్, చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో పి ఈ ఎస్ హాస్పిటల్ కుప్పం వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు ఏపీజే అబ్దుల్ కలాం ట్రస్ట్ ఫౌండర్, ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ తెలిపారు. ఈ సదవకాశాన్ని పట్టణ గ్రామీణ ప్రజలుసద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రూ.3.84కోట్ల నిధులతో పూడికతీత పనులు ప్రారంభం





దగదర్తి, మేజర్‌న్యూస్ : దగదర్తి మండలం చెన్నూరు వద్ద కావలి కాలువ పూడికతీత పనులను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శనివారం ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 5 సంవత్సరాల వైసీపీ పాలనలో కావలి కాలువలో తట్ట మట్టి ఎత్తలేదని విమర్శించారు. 900 క్యూసెక్కుల నీటి లభ్యత ఉండవలసిన కావలి కాలువలో 500 క్యూసెక్కులు కూడా ఆయకట్టుకు అందడం లేదన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ 3 కోట్ల 84 లక్షల నిధులతో పూడికతీత పనులు చేపట్టామని తెలిపారు. చిట్ట చివరి ఆయకట్టు వరకు నీరందించడమే మా లక్ష్యమని అన్నారు. రైతులు నిర్భయంగా పంటలు పండించండని, సిఎంఆర్ ద్వారా కొనుగోలు కేంద్రాలతో గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. సంవత్సరం రోజుల్లో డిఎం, డిఆర్ ఛానల్ ద్వారా నీరు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, దగదర్తి మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, టిడిపి, బిజెపి, జనసేన, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో దేవ దేవునికి సప్తాహం





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేట శివాలయంలో ఆల్తూరి గిరీష్ రెడ్డి ఆధ్వర్యంలో సప్తాహం నిర్వహించారు. కార్తీకమాసంలో చివరి వారం రోజుల్లో శివ నామ స్మరణతో 24 గంటలూ భజనలు చేసే ఈ కార్యక్రమం ప్రసిద్ధి చెందిన శైవక్షేత్రాల్లో మాత్రమే చేస్తారు. సప్త అంటే ఏడు. సప్తాహం అంటే ఏడురోజులు నిర్వహించే ఒక కార్యక్రమం. సాధారణంగా ఒక పూజా కార్యక్రమమో, భక్తితో భగవంతునికి చేసే ఆరాధనా మహోత్సవమో ఒక ఉత్సవంలాగా ఏడురోజులు నిర్వహించడానిని సప్తాహమని వ్యవహరిస్తారు. కొన్ని చోట్ల ఒక మంచి సువిశాల ప్రాంగణం ఉన్న దేవాలయమో దేవస్థానమో ఎంచుకుని ఉదయం నుంచీ సాయంత్రం వరకూ భక్తి కార్యక్రమాలు జరుపుతారు. అది ఘనంగా జరిగేతీరు ఎలా ఉంటుందంటే ఉదయం స్వామి వారి, అమ్మవారి మేలుకొలుపు సుప్రభాతం నుండి అభిషేకాలు, పూజలు, వ్రతాలు, కల్యాణోత్సవాలు తదితర కార్యక్రమాలు ఒక్కొక్కరోజు ఒక్కొక్క ప్రత్యేకతతో జరుగుతాయి. సాయంత్రం హరికథలు, బుర్రకథలు, భజనలు, ప్రవచనాలు అలాగ ఒక ఉత్సవంలాగా జరుగుతాయి. ఏడు రోజులపాటు భక్తజనులకు పండుగ కాలక్షేపం. ఏడవరోజు ముగింపు, స్వస్తి కార్యక్రమాలు, సంతర్పణ వంటి కార్యక్రమాలతో సప్తాహం ముగుస్తుంది. దీనివలన ఆ దేవస్థానంలో పూజలందుకొంటున్న దైవం శాంతించి ఆ ప్రాంతానికి, భక్తులకు సుఖశాంతులు ఆరోగ్య ఆయురైశ్వర్యాలు సిద్ధిస్తాయని ఒక నమ్మకం. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత రూప్ కుమార్ యాదవ్, సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి జె.శ్రీనివాసరావు, పూర్వపు కార్యనిర్వహణ అధికారి వేణుగోపాల్, విజయ్ భాస్కర్ రెడ్డి (కెవీఆర్), మేకల నరేంద్ర రాజారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నరేంద్రబాబు, ఆలయ సిబ్బంది, శివ మాలాధారణ భక్తులు తదితరులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# వీఎస్‌యూలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రత్యేక అభినందనలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** (ఎన్ఎస్ఎస్) ప్రీ రిపబ్లిక్ డే శిక్షణ శిబిరంలో పాల్గొన్న వాలంటీర్‌లకు ప్రశంసలు తెలియజేస్తూ నవంబర్ 12 నుండి 21వరకు మహారాష్ట్ర జలగోన్‌లోని కేబీఎస్ నార్త్ మహారాష్ట్ర విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రీ రిపబ్లిక్ డే క్యాంప్‌లో పాల్గొన్న, కంటినజెంట్ లీడర్ టి.భారతి, వాలంటీర్‌లు మిస్టర్ ప్రసాద్ ఎల్.తేజస్వి, ఎన్.రమ్య ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కర్ రావు ప్రత్యేకంగా అభినందించారు, ఈ క్యాంప్ ద్వారా వారు క్రమశిక్షణ, సేవా భావం, దేశభక్తి,నాయకత్వ గుణాలను ప్రదర్శించారు. వారి అంకితభావం, టీమ్ వర్క్, సామాజిక సేవా దృక్పథం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన సహచరుల చేత ప్రేరణ పొందేలా చేసిందని తెలియజేశారు. ఈ ఎన్ఎస్ వాలంటీర్‌ల కృషి వలన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రతిష్ట మరింతగా పెరిగిందని అన్నారు. ఈ 10 రోజుల క్యాంప్ ద్వారా వాలంటీర్‌లు పొందిన శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. 2025 జనవరి 26న జరగబోవు రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపులో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా ఎంపిక అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, హాజరై వాలంటీర్‌ల భవిష్యత్తు సేవల కోసం తమ అభినందనలు తెలియజేశారు. వారి విజయాలకు సమస్త విశ్వవిద్యాలయం సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తూ, రాబోయే రోజుల్లో ఇంకా గొప్ప ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు.

### బుచ్చి సచివాలయం-3లో..

# సిబ్బంది ఉన్నట్టా లేనట్టా?



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని సచివాలయం-3 ఖాళీగా దర్శనమిస్తుంది. సచివాలయంలో సిబ్బంది ఎవరు లేకపోవడంతో ప్రజలు పనిపై వెళ్లి వెనక్కి తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల ప్రభుత్వం సర్వే చేపట్టమని ఆదేశాలు జారీ చేసేన విషయం తెలిసిందే. అయితే సచివాలయంలో కనీసం ఒక అధికారి కూడా లేకుండా అందరూ వెళ్లిపోవడం ఏమిటని ప్రజల ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు నిరంతరం సచివాలయంలో సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మొక్కలు నాటిన ఎన్‌సీసీ అభ్యర్థులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పాత ఊరు పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో శనివారం ఎన్‌సీసీ డే వారోత్సవాల సందర్భంగా రాజీవ్ నగర్ ప్రాంతాల్లోని క్యాండిడేట్స్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మేఘనాథ్ చౌదరి హాజరయ్యారు. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగమైనందుకు ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక ఎన్‌సీసీ దేశభక్తిని చాటుకొని ఒకరికి ఒకరు ఆనందంతోను ఉండాలని ఒక్కొక్కరు ఒక్క ఒక మొక్కను నాటి వాటిని కాపాడవలసిన బాధ్యత కూడా తీసుకోవాలని, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. వాడకం వలన కాలుష్యం పెరిగిపోతుందని ఈ విధంగా మొక్కలు నాటి నందు వలన వాటిని పెంచి వాటి వలన కాలుష్యాన్ని వర్షాలు కూడా సమృద్ధిగా కృస్తాయని గాలిలో ఆక్సిన్ స్థాయిని కూడా పెంచుకోవచ్చని ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్, సుజాత, ఎన్‌సీసీ అధికారి మస్తాన్‌వలి, ఎన్‌సీసీ అభ్యర్థులు పాల్గొన్నారు.

# పక్కా గృహాలు మంజూరుకు డిమాండ్

### సర్వే చేస్తున్నాం.. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ మృత్యుంజయ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ పరిధిలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా 2.0 ప్రక్రియలో అర్హులైన పేదలకు పక్క గృహాలు మంజూరు చేసే ప్రక్రియలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు డిమాండ్ సర్వే చేస్తున్నామని మండల హౌసింగ్ శాఖ ఏఈ మృతుంజయ తెలిపారు. శనివారం ఆయన **మేజర్‌న్యూస్‌**తో మాట్లాడారు. గ్రామ సచివాలయాల్లో పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఇప్పటివరకు కుటుంబంలో ఎవరి పేరు మీద కూడా పక్కా గృహాలు మంజూరు కాని వారు మాత్రమే అర్హులైన విషయాన్ని ఆయన తెలియజేశారు. రేషన్ కార్డు, ఆధార్, బ్యాంకు పాస్ పుస్తకం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను గ్రామ సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు అందజేయాలని గృహ నిర్మాణ శాఖ ఏఈ తెలిపారు. ఇప్పటికే ఈ సర్వే ప్రక్రియ వేగవంతంగా సాగుతుందని ఆయన తెలియజేశారు. 2029 సంవత్సరం నాటికి డిమాండ్ సర్వేలో నమోదు కాబడిన లబ్ధిదారులకు పక్కా గృహాలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు.